# తూర్పు గోదావరి వార్త



శనివారం 25 ఆగస్టు, 2018 | 8 పేజీలు


## నూతన పరిశోధనలతో మానవాళి అభివృద్ధి: రెక్టార్



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎస్పీ విశాల్‌గున్ని తదితరులు

**కాకినాడ సిటీ, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

బయోమెడిక్ ఇంజనీరింగ్ రంగంద్వారా ఆధునిక వైద్యరంగంలో ఎన్నో అద్భుతాలు సృష్టించగలుగుతున్నామని జేఎన్‌టీయూకే రెక్టార్ కె.పూర్ణానందం అన్నారు. వర్శిటీ ప్రాంగణంలో ఎన్విరాన్‌మెంట్ ఆక్యుపేషనల్ హెల్త్ సేఫ్టీ, టెక్నోలజీపై రెండురోజులపాటు సదస్సు నిర్వహించనున్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎన్ఐవోహెచ్ డైరెక్టర్ డా.కమలేష్, ప్రత్యేక అతిథులుగా జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని, కెఎస్‌పీఎల్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎం.మురళీధర్, ఐసిఎంఆర్ సైంటిస్టు బి.రవిచంద్రన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ పరిశ్రమల్లో కార్మికుల భద్రతకోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జేఎన్‌టీయూకేలో కోర్సులు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యఅతిథి కమలేష్ సర్కార్ మాట్లాడుతూ 20ఏళ్ల క్రితం రోగాలను కనుగొనడం కష్టమయ్యేదని, కానీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంద్వారా రోగ నిర్ధారణ, రోగ నివారణ సులభమైందన్నారు. జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని మాట్లాడుతూ ప్రతీ ఒకరు ఇటువంటి సదస్సులకు హాజరై ఆరోగ్యం, భద్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వినియోగించాలని లేకుంటే రాబోయే రోజుల్లో నీటికోసం యుద్ధాలు సంభవించే అవకాశాలున్నాయన్నారు. ప్రతీఒకరు హెల్మెట్ ధరించి ప్రమాదాల బారినపడకుండా జాగ్రత్త వహించాలని కోరారు. పర్యావరణ రక్షణకు తమవంతు కృషిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రోగ్రాం డైరెక్టర్లు, అధ్యాపకులు, పోలీసులు అధికారులు, పలు సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.